# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 | సంచిక: 19 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 19 సెప్టెంబర్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# ఎల్‌నినో నేపథ్యంలో కేంద్రం సహకరించాలి

## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**

ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని కోరారు. శుక్రవారం దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనడానికి శివరాజ్ సింగ్ చౌహాన్ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి వారిని కలిసి వర్షాభావం, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. లివర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని తెలిపారు. అలాగే, తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. పంటల మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి రాష్ట్రానికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు.



# 22ఏ భూములపై హైలెవల్ కమిటీ!..



### చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

### ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం.. భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

### క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి.. పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

### దానం నాగేందర్‌కు హైకోర్టులో

# చుక్కెదురు

## అనర్హత వేటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**

ఫిరాయింపు ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. స్పీకర్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును రద్దు చేసి అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటీషన్లపై హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది. ఇద్దరి పిటీషన్లపై హైకోర్టులో ఆగష్టు 21వ తేదీన వాదనలు ముగిశాయి. సెప్టెంబర్ 16వ తేదీన ఉత్తర్వులు వెలువరించాల్సి ఉన్నప్పటికీ తీర్పు కాపీలు సిద్ధం కాకపోవడంతో సీజే ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. ఈ రెండు పిటిషన్లపై హైకోర్టు సుదీర్ఘ విచారణ నిర్వహించింది. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ టికెట్ పై లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో ఉన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం దానంపై అనర్హతా వేటు వేయాలని వాదించారు. స్పీకర్ సరైన నిర్ణయం ..మిగతా 2లో

# మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి

### రేవంత్‌కు కేటీఆర్ సవాల్

### బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న కేటీఆర్

### హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రంబవళ్లు ప్రయత్నించామని వెల్లడి

### కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**

ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ..మిగతా 2లో

### టీజీఎస్ఆర్టీసీలో

# అక్టోబర్ 9న ఎన్నికలు

### విడుదలైన ఆర్టీసీ ఎన్నికల షెడ్యూల్

### 2016లో చివరిసారిగా జరిగిన ఎన్నికలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ ఎట్టకేలకు విడుదలైంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం కార్మిక సంఘాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, యాజమాన్యం ఎట్టకేలకు తేదీలను ఖరారు చేసింది. అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 17న ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. వాస్తవానికి 2018లోనే ఈ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రభుత్వం వీటిని జరపలేదు. దీంతో కార్మికుల నిరీక్షణ సుదీర్ఘంగా కొనసాగింది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి గుర్తింపు పొందే సంఘానికే కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏ, సర్వీస్ నిబంధనల వంటి కీలక అంశాలపై యాజమాన్యంతో ప్రభుత్వంతో అధికారికంగా చర్చలు జరిపే హక్కు ఉంటుంది. అందుకే ఈ ఎన్నికలను కార్మిక సంఘాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి. రాష్ట్ర, రీజనల్ స్థాయిలకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. రీజనల్ స్థాయిలో ఆఫీసర్ హోదాలో ఉన్నవారు మినహా, మిగిలిన కార్మికులు, ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తాజా షెడ్యూల్ విడుదలవడంతో ఆర్టీసీలో ఎన్నికల సందడి మొదలైంది.

# లంచాల పునాదులపై 'కాంక్రీట్ సమాధులు'

## శేరిలింగంపల్లిలో ఆగని 'అవినీతి' అంతస్తులు!

### ఆమ్యామ్యాల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు!... 50, 100 గజాల్లో ఏడంతస్తుల అక్రమ నిర్మాణాలు


### ఒరిగిపోతున్న భవనాలు, భయంలో ప్రజలు... ముందస్తు నిఘా ఎక్కడ? ప్రమాదం జరిగాక సైరన్ల హడావుడే..

**శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 18, (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ మహానగరంలో టౌన్ ప్లానింగ్ అధికారుల కాసుల దాహానికి అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నాయి. నిబంధనలను నీళ్లలో కలిపేసి, లంచాల మత్తులో తూగుతున్న అధికారుల నిర్లక్ష్యం నగరాన్ని 'కాంక్రీట్ సమాధుల' మయంగా మారుస్తోంది. నిన్న అంజయ్య నగర్, మొన్న సిద్ధిఖ్ నగర్.. నేడు గోపన్నపల్లి ఎన్టీఆర్ నగర్! ప్రాంత ఏదైనా, కథ ఒకటే. అవినీతి పునాదులపై అక్రమ అంతస్తుల నిర్మాణం, ఆపై భవనాలు పక్కకు ఒరిగిపోవడం!

**అంతస్తుకో రేటు.. అందినకాడికి దండుకుంటూ!**

50 నుండి 100 గజాల చిన్న స్థలాల్లో సాధారణంగా రెండు, మూడు అంతస్తులకు మించి అనుమతి ఉండదు. కానీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో నిబంధనల



గోపన్నపల్లిలో ఒకవైపుకి ఒరిగిన నాలుగంతస్తుల భవనం

కంటే అధికారులకు 'నోట్ల కట్టలే' ముఖ్యం. అంతస్తుకో రేటు నిర్ణయించి రేట్ కార్డ్ అమలు చేస్తున్నారు. మట్టి సామర్థ్యం (సాయిల్ టెస్టింగ్) పిల్లర్ల బలం, కనీస భద్రతా ప్రమాణాలు లేకపోయినా నజరానాలు అందగానే కళ్లు మూసుకుంటున్నారు. పునాది పడినప్పటి నుండి ఆరో అంతస్తు పూర్తయ్యే వరకు కనీసం కన్నెత్తి చూడని వ్యవస్థలు, భవనాలు ఒరిగిపోయిన తర్వాత ఐసోలేషన్ టేప్‌లతో హడావుడి చేయడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట.

**ఇరుకు సందుల్లో ఆపద వస్తే కాపాడేదెవరు?**

లాభాపేక్షతో బిల్డర్లు, లంచాల కోసం అధికారులు కలిసి ఇరుకు రోడ్లను సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. గోపన్నపల్లి ఘటనలో కనీసం జేసీబీ లేదా అంబులెన్స్ వెళ్లేందుకు కూడా దారి లేకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రమాదం జరిగాక సహాయక చర్యలు చేపట్టడం కాదు, అసలు ఆ ప్రమాదానికి కారణమైన టౌన్ ప్లానింగ్ అధికారులపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టడం లేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రజా డిమాండ్లు.. తక్షణ చర్యలు**

అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చి, కళ్లు మూసుకున్న శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు పెట్టాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బిల్డర్ల ఆస్తులను జప్తు చేయాలి.

శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, చందానగర్ పరిధిలోని చిన్న స్థలాల్లో కట్టిన బహుళ అంతస్తుల భవనాలపై నిపుణులతో తక్షణమే భద్రతా ఆడిట్ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**హైడ్రా శైలి మారాలి:**

ప్రమాదం జరిగిన తర్వాత వచ్చే డిజాస్టర్ టీమ్‌లా కాకుండా, అక్రమ నిర్మాణం ప్రారంభ దశలోనే కూల్చివేసే నిరంతర నిఘా వ్యవస్థగా హైడ్రా మారాలి. అధికారులారా! కాసుల కోసం కళ్లు మూస్తే, రేపు ఆ శిథిలాల కింద నలిగిపోయేది అమాయకుల ప్రాణాలే! ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి ఈ అవినీతి అంతస్తుల పునాదులను కదిలించాల్సిందే!

# కాటేదాన్‌లో కన్నులపండువగా గణేశ్ ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో విశేష అభిషేకాలు,ప్రత్యేక పూజలు.. ఘనంగా అన్నదానం**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం)**





కాటేదాన్ డివిజన్ పరిధిలోని పల్లె చెరువు ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో,కన్నులపండువగా నిర్వహించారు.గణనాథుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రోచ్చారణల నడుమ విశేష అభిషేకాలు,ప్రత్యేక పూజలు,హారతులు నిర్వహించారు.ఉదయం నుంచే భక్తులు మండపానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పూజా కార్యక్రమాల సమయంలో మండప ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.భక్తుల శివనామస్మరణలు,గణపతి బప్పా మోరియా జయజయధ్వనులతో పల్లె చెరువు పరిసర ప్రాంతం మారుమోగింది.గణనాథునికి నిర్వహించిన అభిషేకాలు,పూజలు,హారతుల్లో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఉత్సవాల సందర్భంగా మండప పరిసర ప్రాంతాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తుల కోసం నిర్వాహకులు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,శాంతిసౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తి,ఐక్యత,సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని కోరారు.ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకారం,సేవాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో,అందరి సహకారంతో ఘనంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులు కోరారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
చిన్నారులు,మహిళలు,యువత,వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మండపం వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది.భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యుల ఆరోగ్యం,సుఖసంతోషాలు,అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.స్థానిక కాలనీవాసులు ఉత్సవాల నిర్వహణలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు రామస్వామి,అశోక్‌కుమార్,చిన్నం ప్రవీణ్,సునీల్,నరేష్,సంతోష్‌తో పాటు స్థానిక ప్రముఖులు,కాలనీవాసులు,యువత,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



విద్యుత్ కార్యాలయంలో నెలకొల్పిన విగ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న డి ఈ రత్నాకర్ రావు

# విద్యుత్ కార్యాలయంలో ఘనంగా విగ్నేశ్వరుడి పూజలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**

శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన శ్రీ గణనాథుడి పూజలో రాజేంద్రనగర్ విద్యుత్ డి ఈ పి రత్నాకర్ రావు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి, అసిస్టెంట్ ఇంజనీర్ గాయత్రి లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ భరత్ రెడ్డి, ఉద్యోగులు మల్లేష్, కిరణ్, సత్యనారాయణ రెడ్డి, సందీప్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీసుల ఫ్లాగ్ మార్చ్



అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు



**బుద్వేల్, సెప్టెంబరు 18(నమస్తే ఉదయం)**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం రాజేం ద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని ఈ ఫ్లాగ్ మార్చ్ ఏర్పాటు చేశారు. ఫ్లాగ్ మార్చ్ లో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ ఎ సీతయ్య, డీఐ రాజు తో పాటు ఎస్ఐలు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసులు పర్యటించి వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలు ప్రశాం తమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సూచించారు.



# బృందావన్ కాలనీలో గణనాథుడికి పూజలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18(నమస్తే ఉదయం)**

బండ్లగూడ కార్పొరేషన్ కిస్మత్ పూర్ బృందావన్ కాలనీలో పోలీస్ కుటుంబ సభ్యులు శివ కుమార్, శీను, ఆంజనేయులు,' రాములు వాసులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

**శాంతియుత వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలి..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ బాబూల్‌రెడ్డినగర్,ఆర్జీకే కాలనీ,కాటేదాన్ తదితర ప్రాంతాల్లో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.ఆయా మండపాల్లో నిర్వహించిన వినాయక స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని,అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వినాయక చవితి పండుగను యువత,ప్రజలు భక్తిశ్రద్ధలతో,శాంతియుత వాతావరణంలో ఆనందంగా నిర్వహించుకోవా లని సూచించారు. పండుగ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ముఖ్యంగా యువకులు, ప్రజలు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సూచించారు.వినాయక మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,వినాయక మండపాల కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న రైతులు

# పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక లాభాలు

**బుద్వేల్, సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ లోని పీవీ నర్సింహరావు పశు వైద్య విశ్వవిద్యాలయం, విస్తరణ విభాగం, రైతు శిక్షణ కేంద్రాల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు వర్శిటీ లోని రైతు శిక్షణ కేం ద్రంలో పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ లో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు చెం దిన విజయ వాహినీ చారిటబుల్ ట్రస్టుకు చెందిన రామక్రిష్ణుడు, ప్రతాప్ నాయక్ ల సహకాంరంతో 35 మంది ఎస్సీ ఎస్టీ మహిళా, యువ కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు. ముగింపు సమావేశంలో వెటర్నరీ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం కిషన్ కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ య వత, మహిళలకు పెరటి కోళ్ల పెంపకం ఒక చక్కటి జీవనోపాధి అని పేర్కొన్నారు. శాస్త్రీయ పద్ధతులు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయాన్ని ఆర్జించి కుటుంబానికి ఆర్థిక బరోసా తో పాటు పౌష్టికాహార భద్రతను కల్పించడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డాక్టర్ డి మాధూరి మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు నైపుణ్యాన్ని పెంపందిం చుకుని సొంత కాళ్లపైన నిలబడేందుకు ఇలాంటి శిక్షణ లు ఎంతో దోహదపడతాయన్నారు. కార్యక్రమం లో పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ దైద క్రిష్ణ, డాక్టర్ హనుమం తురావు, అనిల్ పవన్, డాక్టర్ పురషోత్తం, డాక్టర్ శ్రీలత లు శిక్షణ లో పాల్గొన్న వారికి కోళ్లను పెంచడం ద్వారా మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పి అమరేశ్వరి, రామక్రిష్ణ తదితరులు



హైదర్ గూడ జనప్రియ చౌరస్తా లో దుకాణాల ముందు నుంచి పారుతున్న మురుగు నీరు

# హైదర్ గూడ....జనప్రియ చౌరస్తాలో మురుగునీటి సమస్య లేకుండా చూడాలి

**బుద్వేల్ సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం) :**

రాజేంద్రనగర్ జలమండలి అధికారులు నిద్రపోతున్నారా.. అని హైదర్ గూడ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంలో హైదర్ గూడ జనప్రియ చౌరస్తా నుంచి ఎర్రబోడ వెళ్లే మార్గంలో వారం రోజులుగా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో దుర్గంధం నెలకొందని గుర్తు చేస్తున్నారు. దుకాణాలకు వెళ్లాలన్నా, వినాయకులను దర్శించుకోవడానికి వెళ్లాలన్నా, చిన్నారులు స్కూల్ కు వెళ్లాలన్నా మురుగునీటి ని తొక్కు కుంటు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తు చేస్తున్నారు. మురుగునీటి సమస్యను రాజేంద్రనగర్ జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు నామ మాత్రంగా పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఈ విషయమై జలమండలి ఉన్నతాధికారులు స్పందించి హైదరరిడ జనప్రియ చౌరస్తా లో మురుగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.



అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో గణపతి పూజలలో పాల్గొన్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి లు

# గణనాధునికి పూజలు చేసిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్ , సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం) :**

బుద్వేల్ లో గల అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని కి శుక్రవారం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పూజలు చేశారు. పూజలలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలన్నారు. రాజేంద్రనగర్ జోన్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పత్తి కుంట , పల్లె చెరువు, మూసి తదితర ప్రాంతాలలో నిమజ్జనం ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందన్నారు. మండపాల నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు చేయాలన్నారు.

# గగన్‌పహాడ్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**శివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాత చిట్టి మురళికి ఘన సన్మానం**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం)**





గగన్‌పహాడ్‌లోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో శివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు,స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నదాత చిట్టి మురళిని శివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గణనాథుని ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ఎంతో అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.భక్తులకు ఆహారాన్ని అందించడంతో పాటు సేవాభావాన్ని చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తి,సేవాభావం,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు గణనాథుని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమం ప్రశాంతంగా,భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అన్నదానానికి సహకరించిన చిట్టి మురళి కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక నాయకులు,యువత,కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలి

అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలి.

రేపల్లె ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి.

ప్రతి మండలంలో పౌర హక్కుల దినం నిర్వహించాలి.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 నమస్తే (ఉదయం)**





షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించే నిధులను సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సంబంధించిన ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీస్, తదితర అంశాలపై శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు, బాధితులకు పరిహారం చెల్లించడం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో స్పందించి ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను బడ్జెట్లో కేటాయించిందని, సంబంధిత వర్గాల వార్డుల్లో సీసీ రహదారులు, డ్రైనేజీలు, తదితర నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపితే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీల్లో వివిధ విభాగాల్లో విధులను నిర్వహిస్తున్న కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రోత్సహించేందుకు, విదేశీ విద్యానిధి పథకంకు ఎప్పటికప్పుడు నిధులు సమకూరేలా ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లోనూ అర్హులైన విద్యార్థులందరికీ ఉచిత విద్య అందేలా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. దళితులు, గిరిజనులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని రెవెన్యూ అధికారులను కోరారు. రేపల్లె ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాక ఉద్యోగం, వ్యవసాయ భూమి కూడా ఇచ్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించేలా ప్రతినెల అన్ని మండలాల్లో పౌర హక్కుల దినం నిర్వహించాల్సిందిగా జిల్లా అధికార యంత్రాంగానికి కమిషన్ చైర్మన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించే నిధులను వంద శాతం ఖర్చు పెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రతినెల అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే కూడా తప్పకుండా నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. గత ఏడాది కాలంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించి నమోదైన 53 కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, బాధితులకు ఎక్స్గ్రేషియా చెల్లించడంలో సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ...ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు డీఎస్పీ స్థాయి అధికారులతో విచారణ చేయిస్తున్నామని, బాధితులకు న్యాయం జరిగేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి అవసరమైన కుల ధృవీకరణ పత్రాలు రెవిన్యూ అధికారులు ఇవ్వడమే కాక వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా సహకరిస్తున్నారన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి పర్యవేక్షణలో కూడా తరచూ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రేపల్లె ఘటనపై బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయడమే కాక దాడికి పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు దళిత సంఘాల నేతలు కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. రేపల్లె ఘటనకు సంబంధించి బాధ్యులపై కేసు నమోదు చేసినందున ప్రభుత్వం నుంచి అందే పరిహారంలో మొదటి విడతగా వచ్చిన రూ. 25 వేల చెక్కును కమిషన్ చైర్మన్, కలెక్టర్, తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే వివిధ సంఘాల నేతలు కమిషన్ చైర్మన్, సభ్యులను సన్మానించి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. అంతకుముందు కమిషన్ చైర్మన్, సభ్యులు రేపల్లె గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, ఎన్జీవో ఆర్గనైజేషన్ మెంబర్ గంధం నాగరాజు, అదనపు కలెక్టర్లు మధుమోహన్ నర్సింగరావు అదనపు ఎస్పి శంకర్ ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కురుమన్న, శైలజ, మల్లికార్జున్, సురేష్ నాయక్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి నాగరాజు, కార్పొరేషన్ ఈవో సుదర్శన్, ఎస్టి అభివృద్ధి అధికారి యాదమ్మ, ఇతర జిల్లా అధికారులు,



## గణనాథునికి ప్రత్యేక పూజలు..

అన్నదానంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్

**కిస్మత్‌పూర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం)**

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ బృందావన్ కాలనీలో పోలీసు కుటుంబ సభ్యులు శివకుమార్,శీను,ఆంజనేయులు, రాములు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేదమంత్రోచ్చారణల మధ్య గణనాథునికి పూజా కార్యక్రమాలను నిర్వహించి,ప్రాంత ప్రజలు,భక్తుల సుఖసంతోషాలతో పాటు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణలో భక్తులు,ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించాలని,ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,పోలీసుల సూచనలు పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు.కిస్మత్‌పూర్ బృందావన్ కాలనీలో గణనాథుని ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించిన పూజలు,అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.దీంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది.భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై.శ్రీధర్,రాజేంద్రనగర్ డివిజన్ కన్వీనర్ జి.బాబురావు,సంయుక్త కన్వీనర్ బండారి బాలకృష్ణ, రవీందర్, శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న పోలీసు అధికారులు,భక్తులు,ప్రాంత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



## గద్వాలలో వినాయక నిమజ్జనానికి

# నీటి కష్టాలు

కృష్ణానది ఎండిపోవడంతో భక్తుల ఆందోళన

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**

ఎల్‌నినో కారణంగా వర్షాలు లేక ఈ సంవత్సరం కృష్ణ, తుంగభద్ర నదులతో పాటు చెరువులలో నీటి నిల్వలు ఎండిపోయాయి. దీంతో వినాయకుడి విగ్రహాల నిమజ్జనం ఎలాగంటూ ప్రజలు కలవరపాటుకు గురవుతున్నారు. ఉన్న కొద్దిపాటి నీరు పీవోపీ ప్రతిమల నిమజ్జనంతో కాలుషితమయ్యే ప్రమాదం ఉంది.

విఘ్నాధిపతి.. తొలిపూజలు స్వీకరించే నాథుడు.. గణపయ్యకు చవితి పూజలను ప్రజలు ఘనంగానే నిర్వహించారు. స్వామి రాకను కాంక్షిస్తూ.. ఊరేగింపుగా అంగరంగ వైభవంగా కొలువుదీర్చారు. శక్తి మేరకు కొలిచిన భక్తజనులకు గణపయ్యను నిమజ్జనం పంపడం పెద్ద సమస్యగా మారింది. గతంలో వినాయక నిమజ్జనం అంటే స్థానికంగా చెరువులు, వాగులు, నదుల్లో పుష్కలంగా నీరు ఉండేది. కానీ, ఈసారి ఎల్‌నినో ప్రభావంతో వర్షాల జాడే లేకపోవడంతో చెరువులు, కుంటలు, వాగులు నీటి జాడే లేకపోగా.. జీవనదులు కృష్ణా, తుంగభద్ర సైతం ఒట్టిపోయి కనిపిస్తున్నాయి. దీంతో గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చడం ఎలా అన్న ప్రశ్న నిర్వాహకులను కలవరపెడుతోంది.

**నదీఅగ్రహారం ఒడ్డునే గణనాథులు**

గద్వాల పట్టణంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన ప్రజలకు వినాయకుడిని నిమజ్జనం చేయడానికి నీటి కరువు ఎదురైంది. విశేష పూజలందుకున్న గణనాథులను నదీ అగ్రహారంలో గల కృష్ణానది పుష్కరఘాట్ వద్ద గంగమ్మ ఒడికి గణనాథులను చేర్చాడనికి కృష్ణానదిలో తగినంత నీళ్లు లేకపోవడంతో భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎల్‌నినో ప్రభావం వల్ల జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతో అధికారులు ప్రాజెక్టు గేట్లను మూసివేశారు. గత నెల రోజులుగా జూరాల డ్యాం దిగువన కృష్ణానదిలో ప్రవాహం లేకపోవడంతో, గద్వాల నదీ అగ్రహారం సమీపంలోని నదీ గర్భంలో నీరు ఇంకిపోయి రాళ్లు రప్పలు తేలాయి.

మూడు రోజుల పూజల అనంతరం తొలి విడతగా నిమజ్జనానికి తరలించిన గణనాథుల ప్రతిమలు నీళ్లు లేక నదీ గర్భంలో అరకొర నీటిలోనే తేలియాడుతున్నాయి. ఈ పరిస్థితితో రాబోయే రోజుల్లో భారీ విగ్రహాల నిమజ్జనం ఎలా జరపాలనే దానిపై భక్తులు మరియు ఉత్సవ నిర్వహకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.దీంతో నిమజ్జనానికి నీటి కొరత వల్ల విగ్రహాలను ఒట్టి కాలవల్లోనే వదిలేస్తున్నామని అంటున్నారు. పరమేశ్వరుడైనా కరువు నేలపై కనికరం చూపి గంగను వదలాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ప్రజలు అంటున్నారు.

**అడుగంటిన తుంగభద్ర..**

గద్వాల్ జిల్లాలో కృష్ణా, తుంగభద్ర నదులు ఉండగా.. వీటి నుంచి ఎత్తిపోతల ద్వారా ఎన్నో చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటాయి. అయితే ఉమ్మడి పాలమూరు జిల్లాతోపాటు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి గణనాథుడిని నిమజ్జనం చేసేందుకు తుంగభద్ర, కృష్ణానదులకే వస్తారు. ఏటా బీచుపల్లి వద్ద వేలాది సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అయితే ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా వర్షాలు కురవని కారణంగా నదిలో నీరు లేకపోవడంతో నిమజ్జనంకు వచ్చే వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సింది వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. కృష్ణా బేసిన్‌లో కురిసిన అరకొర వర్షాలతో వస్తున్న వరదతో జిల్లా పరిధిలోని కృష్ణానదిలో కొద్ది మేర నీరు ఉండగా.. తుంగభద్ర నదిలో మాత్రం పూర్తిగా ఒట్టిపోయింది. ప్రధానంగా నిమజ్జనం చేసే ప్రదేశాల్లో కూడా వినాయక విగ్రహాలు నీటిలో మునిగే స్థాయిలో కూడా నీరు లేకపోవడం గమనార్హం.కాగా.. అధికారులు మాత్రం జిల్లాలోని బీచుపల్లి వద్దే పెద్ద వినాయకుల నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న పాదయాత్ర

జియాగూడ నుంచి శంషాబాద్‌కు రెండో రోజు కొనసాగిన యాత్ర..

**రాజేంద్రనగర్,సెప్టెంబర్18(నమస్తే ఉదయం)**





బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర రెండో రోజు విజయవంతంగా కొనసాగింది.శుక్రవారం ఉదయం జియాగూడ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆరాంఘర్,గగన్‌పహాడ్ మీదుగా శంషాబాద్ వరకు సాగింది.యాత్రలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లన్నతో కలిసి అడుగులు వేశారు.యాత్ర పొడవునా రహదారి పక్కన ఉన్న చిరు వ్యాపారులు,స్థానిక ప్రజలను మల్లన్న పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బీసీల హక్కులు,రాజకీయ ప్రాతినిధ్యం అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర కొనసాగించారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కార్మికులు తీన్మార్ మల్లన్నను కలిసి తమ సమస్యలను వివరించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఏజెన్సీ వ్యవస్థ కారణంగా తమ శ్రమ దోపిడీకి గురవుతోందని,రాత్రింబగళ్లు కష్టపడుతున్నా పనికి తగిన వేతనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు.గత ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోలేదని,ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించడం లేదని కార్మికులు మల్లన్నకు వివరించారు.కార్మికుల సమస్యలను విన్న తీన్మార్ మల్లన్న వారి పక్షాన నిలబడి పోరాడుతానని హామీ ఇచ్చారు.కార్మికుల శ్రమను దోచుకుంటున్న ఏజెన్సీ వ్యవస్థ రద్దయ్యే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.మూడో రోజు పాదయాత్ర శనివారం ఉదయం 8 గంటలకు శంషాబాద్ నుంచి ప్రారంభమై పాలమాకుల, తిమ్మాపూర్ మీదుగా కొనసాగనుంది. కొత్తూరు,నందిగామ మండలాల ప్రధాన కూడళ్లలో బహిరంగ సమావేశాలు నిర్వహించనున్నారు.శనివారం రాత్రి నందిగామలో తీన్మార్ మల్లన్న బస చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# బైక్ బజార్ల దోపిడీ.. వినియోగదారుల విలవిల

నాసిరకం రిపేర్లు.. పాత బైక్‌లకు కొత్త రంగులు.. అధిక వడ్డీ ఫైనాన్స్‌తో నిలువు దోపిడీ ఆరోపణలు

ఈఎంఐ ఆలస్యమైతే బెదిరింపులు.. రోడ్డుపైనే సీజింగ్ హంగామా

సెటిల్మెంట్ పేరుతో వాహనం తీసుకుని తక్కువ మొత్తానికి మోసం చేస్తున్నారన్న ఆరోపణలు

**ఎల్ బి నగర్, సెప్టెంబర్ 18 (నమస్తే ఉదయం)**







ఎల్బీనగర్ పరిధిలో కొన్ని బైక్ బజార్లు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న ఫైనాన్స్ వ్యవహారాలపై వినియోగదారుల నుంచి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత ద్విచక్ర వాహనాలను నాసిరకంగా మరమ్మతులు చేసి, బయటకు కొత్తవాటిలా కనిపించేలా చేసి విక్రయించడమే లక్ష్యంగా కొన్ని వ్యాపారాలు సాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనం కొనుగోలు చేసేందుకు వచ్చే సామాన్యులను లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీతో ఫైనాన్స్ చేసి ఆర్థికంగా భారాన్ని మోపుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకటి, రెండు ఈఎంఐలు ఆలస్యమైనా ఫైనాన్స్ సిబ్బంది పేరుతో కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారని, దాడులకు దిగుతున్నారని, వాహనాలను బలవంతంగా తీసుకెళ్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు.

**రోడ్డుపైనే 'సీజింగ్' హంగామా.?**

వాహనం సీజ్ చేయాలనే పేరుతో ఐదు నుంచి పది మంది వరకు వ్యక్తులు రోడ్లపై గుంపుగా నిలబడి వాహనదారులను అడ్డుకుని, రౌడీలవలె వ్యవహరిస్తూ దౌర్జన్యంగా వాహనాలను లాక్కెళ్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని చెబుతున్నారు. చట్టబద్ధమైన రికవరీ ప్రక్రియకు బదులుగా రోడ్డుపైనే దౌర్జన్యం చేసి బలవంతపు సీజింగ్ చేయడం ఎంతవరకు సమంజసమన్న వినియోగదారుల నుండి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**'సెటిల్మెంట్' పేరుతో మరో దోపిడీ.?**


ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితుల్లో వినియోగదారులతో సెటిల్మెంట్ పేరుతో వాహనాలను తీసుకుని, వాటి విలువకు పూర్తిగా తగిన మొత్తాన్ని చెల్లించకుండా తక్కువ డబ్బుతో వ్యవహారం ముగిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వాహనం మార్కెట్ విలువ, ఇప్పటికే చెల్లించిన ఈఎంఐలు, బకాయిల వివరాలను పారదర్శకంగా చూపకుండా వినియోగదారులను ఒత్తిడికి గురిచేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

సామాన్యుల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని వాహన విక్రయాలు, ఫైనాన్స్, సీజింగ్ పేరుతో ఎవరైనా అక్రమాలకు పాల్పడుతున్నారా అనే అంశంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

ఎల్బీనగర్‌లోని బైక్ బజార్లు, అనుబంధ ఫైనాన్స్ సంస్థలపై రవాణా, పోలీస్, వినియోగదారుల పరిరక్షణ, సంబంధిత నియంత్రణ సంస్థలు దృష్టి సారించాలి. నాసిరకం వాహనాల విక్రయాలు, అధిక వడ్డీ, బెదిరింపులు, దౌర్జన్యపు సీజింగ్ వంటి ఆరోపణలు పై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



తమ ఇంట్లో ప్రతిష్టించుకున్న గణనాధుని పత్తి కుంట లో నిమజ్జనం చేయడానికి తీసుకువెళ్లిన మార్కండేయనగర్ బస్తీ కి చెందిన వర్మాల చందు, రాధిక కుటుంబ సభ్యులు



బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో ప్రతిష్టించిన గణ నాధుని మండపం ఆవరణలో కుంకుమార్చన చేస్తున్న మహిళా భక్తులు



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో వినాయకుని మండపం వద్ద అన్నదానం చేస్తున్న భక్తులు

# వినాయక మండపాల వద్ద పూజలు - అన్న దానాలు - కుంకుమార్చనలు

**బుద్వేల్, సెప్టెంబరు 18 (నమస్తే ఉదయం) :**

వినాయక మండపాల వద్ద భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు . అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. కుంకుమార్చనలు చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఏ వీధిలో చూసిన వినాయక మండపాల వద్ద భక్తుల సందడి కనిపిస్తుంది. పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు, పెద్దలు పాల్గొన్నారు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733